పదిరోజుల్లో పూర్తిచేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- టంకర జెడ్పీహెచ్‌ఎస్ సందర్శన
- మరుగుదొడ్లు, మూత్రశాలల పరిశీలన


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

సాక్షి ఎఫెక్ట్..

హన్వాడ: పదిరోజుల్లో మూత్రశాలలు పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. ఈనెల 30న బుధవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన 'ఎవరికీ.. చెప్పుకోలేని బాధ..' కథనానికి కలెక్టర్ స్పందించారు. శుక్రవారం మండలంలోని టంకర జెడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానంగా పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థినులు ఎదుర్కొంటున్న విషయంపై ఆరా తీశారు. నేరుగా విద్యార్థినులను కలిసి సమస్యను పరిష్కరించేందుకు భరోసా ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లను పర్యవేక్షించి పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్ జాంగిరయ్యను పిలిపించి సమస్యను తెలుసుకున్నారు. బిల్లులు మంజూరు చేస్తున్నామని.. 10రోజుల్లో అసంపూర్తి పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. అంతకుముందు విద్యార్థులతో మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం, ఇతర సమస్యలను తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, ఇతర సౌకర్యాలను కూడా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాఠశాలలోని సమస్య పరిష్కారానికి అధికారులు తరలిరావడానికి కారణమైన 'సాక్షి' దినపత్రికకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ యశోద, ఇతర అధికారులు ఉన్నారు.

పైలట్ ప్రాజెక్టుగా సాలార్‌నగర్

గండేడ్: రీ సర్వే చేసిన పట్టదారుల వివరాలను పహాణీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని సీసీఎల్‌ఏ రాష్ట్ర కమిషనర్ లోకేశ్, సర్వే సెటిల్‌మెంట్ కమిషనర్ రాజీవ్ హనుమంతు ఆదేశాల మేరకు మండలంలోని సాలార్‌నగర్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సాలర్‌నగర్‌లో ఆర్‌వీ కన్సల్టెన్సీపై గ్రామ సభ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సాలర్‌నగర్‌ను పైలట్ ప్రాజెక్ట కింద రీసర్వేకు తీసుకున్నామని తెలిపారు. ఆర్‌వీ కన్సల్టెన్సీ పహాణీలో వివరాలు పట్టదారుల వివరాలు ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి ఫీల్డ్ రిజిస్టర్, నక్షా రూపొందించినట్లు తెలిపారు. ఎంజాయిమెంట్ సర్వేలో 61మంది రికార్డులో మోకాపై లేరని, 9మంది మోకాపై ఉండి రికార్డులో లేరని, ప్రభుత్వ భూములు ఈ విషయాలపై పట్టదారుల సమక్షంలో చర్చించినట్లు తెలిపారు. ఆయా వివరాలు గ్రామసభలో నిర్ధారించి రిపోర్ట పంపాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అడి షనల్ కలెక్టర్ నర్సింహారెడ్డి, ఆర్‌డీఓ నవీన్, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్‌రావు, తహసీల్దార్ మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

హైవేపై నిలిచిన రాకపోకలు



అడ్డాకుల: మూసాపేట మండలం వేముల స్టేజీ వద్ద శుక్రవారం మధ్యాహ్నం చాలాసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇక్కడ రహదారిపై అండర్ బ్రిడ్జీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. కర్నూల్ వైపు వెళ్లే వాహనాలను కొత్తగా వేసిన సర్వీస్ రోడ్డుపైకి చాలారోజుల కిందట మళ్లించారు. ఈ రోడ్డుపై సంకలమద్ది శివారులో ముందు వెళ్తున్న వాహనాన్ని డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో దాని వెనుక ఉన్న డీసీఎం ఢీకొట్టుకుని రోడ్డుపై నిలిచిపోయింది. దీంతో సర్వీస్ రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి. సుమారు కిలోమీటర్ దూరానికి పైగా వాహనాలు నిలిచిపోయాయి. సర్వీస్ రోడ్డుపై నిలిచిన ట్రాఫిక్‌ను దాని పక్కనే ఉన్న మరో అసంపూర్తి రోడ్డుపైకి మళ్లించారు. తర్వాత ప్రమాదానికి గురైన వాహనాన్ని క్రేన్ సాయంతో అక్కడి నుంచి తొలగించారు. సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న మరో అసంపూర్తి సర్వీస్ రోడ్డును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తే ఇప్పుడు వాహనాలు వెళ్తున్న సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్ నిలిచి పోయినప్పుడు దానిపై వాహనాలను మళ్లించడానికి సులువవుతుంది.

కృష్ణమూర్తి సేవలు మరువలేనివి



మహబూబ్‌నగర్ న్యూటౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కాసం కృష్ణమూర్తి సేవలు మరువలేనివని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాములు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కామ్రేడ్ కాసం కృష్ణమూర్తి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు గెరిల్లా దళాల్లో రాగన్నగా పేరు మార్చుకొని నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. కామ్రేడ్ కాసం ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్, సహాయ కార్యదర్శి భగవంత్, కోశాధికారి చంద్రకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బేషజాలు లేకుండా పనిచేయాలి



దేవరకద్ర రూరల్: రాబోవు స్థానిక సంస్థలం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు అందరూ కృషిచేయాలని పార్టీ మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బస్వాయపల్లి, లక్ష్మీపల్లి, జీన్గురాలలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి బేషజాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేసి ఘనవిజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంత్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీకాంత్, సురేందర్, చంద్రమౌళి, పూర్ణిత, జైపాల్, గ్రామాధ్యక్షుడు విక్రమ్, రాములు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక టీడీ గుట్ట సమీపంలోని కూరగాయల మార్కెట్‌లో చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మహబూబ్‌నగర్ కూరగాయల మార్కెట్ యార్డు చిరు వ్యాపారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాడమోని చందు, సి.కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జగదీష్, క్రాంతి, ఆంజనేయులు, మొగులయ్య, అబ్దుల్ అజీజ్, ఉబేద్, మహేశ్ పాల్గొన్నారు.

గోడ ఎక్కిన కారు

జడ్చర్ల: మద్యం మత్తులో ఓడ్రైవర్ కారు అదుపు తప్పి పక్కనే ఉన్న ఓ చిన్న గోడను ఎక్కిచ్చిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని నక్కల బండ తండాలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు.. జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న ఓ కారులో నలుగురు యువకులు నిండుగా మద్యం తాగి మత్తులో డ్రైవింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చిన్నగోడను ఎక్కి నిలిచిపోయిందని తెలిపారు. అయితే కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రాణాపాయం కలుగులేదన్నారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు.



క్రీడాసామగ్రి అందజేత



దేవరకద్ర రూరల్: పేరూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వవిద్యార్థులు శుక్రవారం క్రీడా సామగ్రిని అందజేశారు. అదే పాఠశాలలో 1979-80లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్‌బోర్డ్స్, వాలీబాల్స్, రింగ్‌బాల్స్, డ్రెస్ మెటీరియల్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, పూర్వవిద్యార్థులు శ్రీనివాస్‌సాగర్, సురేశ్, విజయ్, రాజగోపాల్, నాగిరెడ్డి, చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలి



మహబూబ్‌నగర్ క్రైం: రోడ్డు భద్రతలో భాగంగా ట్యాక్సీ డ్రైవర్లు తప్పక నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలని టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ అన్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ట్యాక్సీస్టాండ్‌లో ప్రజా భద్రత-పోలీస్ బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీఐ హాజరై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని ఇలాంటి వాటిని రవాణా, విక్రయాలు చేయడం నేరమన్నారు. అత్యాశకు వెళ్లి సైబర్ నేరగాళ్ల వలలో పడరాదని, అవసరమైన యాప్స్, మెసేజ్‌లు ఓపెన్ చేయరాదన్నారు. ఎన్నికల్లో చాలా ఎలాంటి గొడవలు సృష్టించరాదని, గందరగోళం చేయడానికి ప్రయత్నం చేస్తే కేసులు నమోదు కావడంతోపాటు కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి, ఏఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చిన్నచింతకుంట: కొంకుంట్ల మండలం అప్పంపల్లికి చెందిన తెలుగు రామకృష్ణ ఇటీవల మృతిచెందాడు. గ్రామ యువకులు, గ్రామస్తులు కలిసి శుక్రవారం రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.21వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగన్నగౌడ్, అశోక్‌రెడ్డి, రఫిక్, గోవర్ధన్, భాస్కర్‌రెడ్డి, అబ్దుల్‌సత్తార్, చందు పాలొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



మహబూబ్‌నగర్ రూరల్: స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. మహబూబ్‌నగర్ పట్టణంతోపాటు గ్రామాల్లో మొదటిరోజు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని న్యూ ప్రేమ్ నగర్, పాల్‌సాబ్‌గుట్టలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసీమ్ సుల్తానా అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి మూడేళ్ల వయస్సులోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతోపాటు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- 3చోట్ల పార్కులకు శంకుస్థాపన, మరోచోట ప్రారంభం


పంచతత్వ పార్కులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: నగర పరిధిలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హౌసింగ్‌బోర్డుకాలనీలో ముడా నిధులు రూ.10లక్షలతో పార్కు పునరుద్ధణ, రూ.12 లక్షలతో మహిళా జిమ్, ఎదిరలోని శివాలయం ఆవరణలో రూ.10 లక్షలతో మల్టీపర్పస్ షెడ్, భగీరథ కాలనీలో రూ.20లక్షలతో, వన టౌన్ పీఎస్ సమీపంలో రూ.25లక్షలతో నిర్మించే పార్కులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎదిర శివాలయంలో మహాశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే క్రిస్టియన్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మించిన పంచతత్వ పార్కును ప్రారంభించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నగర సుందరీకరణలో భాగంగా పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అధికంగా నిధులు తెచ్చి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాద్రీ, అజ్మత్‌అలీ, ఖాజాపాషా, రాషెద్‌ఖాన్, రమేశ్ యాదవ్, రాములు, బచ్చన్న, శ్రీనివాసులు, హన్మంతు, రామాంజనేయులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో సెట్విన్ సహకారంతో ఇస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణను నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీకేరెడ్డికాలనీలోని కేంద్రంలో కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గంవర్క్ కోర్సులలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకుడు మనోహర్, ఇన్‌చార్జ్ నిజలింగప్ప, సెట్విన్ కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత


మాట్లాడుతున్న చైర్‌పర్సన్, కమిషనర్

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో రూ.25లక్షలతో నిర్మించిన సెట్విన్ వృత్తి శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత పేర్కొన్నారు. సెట్విన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్న భవనాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, వార్డు కౌన్సిలర్లు, నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిక్షణ కేంద్రాన్ని ఈనెల 8న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించనున్నారని వెల్లడించారు. శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ కోర్సు, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్రిజ్, ఏసీ మరమ్మతుకు సంబంధించి మొత్తం 5కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 3నెలల కాలవ్యవధితో కోర్సు ఉంటుందని, ప్రతికోర్సులో 80మందికి అవకాశం ఉంటుందని, మొత్తం 400మందికి శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. ఒక్కో కోర్సుకు రూ.1500 ఫీజు ఉండగా.. టైలరింగ్‌కు రూ.2వేలు ఫీజు ఉందన్నారు. మొదటి బ్యాచ్‌కు సంబంధించిన 400మందికి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చెల్లించనున్నారని తెలిపారు. శిక్షణ కేంద్రానికి సంబంధించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సమీక్షించారు.

10నుంచి దరఖాస్తుల స్వీకరణ

కేంద్రం 8న ప్రారంభమైనప్పటికీ 10వ తేదీనుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ట్రెనింగ్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ తెలియజేశారు. బ్యూటీషియన్ కోర్సు ఒక్కటి మహిళలకు మాత్రమే ఉంటుందని, మిగిలిన అన్నికోర్సుల్లోనూ స్త్రీ, పురుషులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పదో తరగతి పూర్తిచేసిన వారికి మూడునెలల తర్వాత పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ జారీ చేస్తామని, చదువు రాకపోయినప్పటికీ శిక్షణకు హాజరుకావచ్చని, వారికి కేవలం పార్టిషిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్లు లత, కుమ్మరిరాజు, చైతన్య చౌహాన్, రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి


ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని.. తద్వారా అంటువ్యాధులు దరిచేరవని జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డ్రైడేను పురస్కరించుకుని మున్సిపాలిటీలోని 2వ వార్డు, మండలంలోని గంగాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ.. వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గమన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఎంపీడీఓ విజయ్‌కుమార్, వార్డుకౌన్సిలర్ మహేశ్ పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్: మండలంలోని గ్రామాల్లో వైద్యాధికారి శివకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య, పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు నిల్వనీరు, రోడ్లపై చెత్తను తొలగించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ప్రసాద్, సునంద, సాయన్న దేవయ్య, గీతా తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్: నీటిని ఇంటి ఆవరణ, పరిసరాల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచడంతోనే ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని మండల వైద్యాధికారి అబ్దుల్ రబ్ అన్నారు. శుక్రవారం శేరిపల్లి(బి)లో ఇంటింటా తిరిగి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ నూరుల్ నజీబ్, మున్సిపల్ ఆర్‌ఐ నర్సింహులు, వార్డు ఆఫీసర్లు వెంకట్‌రెడ్డి, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.


వాద్యాల్‌లో డ్రమ్ములో నిల్వనీటిని తొలగిస్తున్న వైద్యసిబ్బంది


శేరపల్లి(బి)లో డ్రమ్ములో నిల్వనీటిని తొలగిస్తున్న మున్సిపల్, వైద్యసిబ్బంది

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్


హన్మసానిపల్లిలో రేషన్‌కార్డుపై మహిళలకు వివరిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

నవాబుపేట: అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని హన్మసానిపల్లి, కూచూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మండల అధికారులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. దీంతోపాటు గ్రామాల్లో పారిశుధ్య చర్యలపై ఆరాతీశారు. నిత్యం అధికారులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. ప్రత్యేకంగా పారిశుధ్యం విషయంలో పర్యవేక్షణ చేయాలని, సీజనల్ వ్యాధులను నివారించేలా కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. వ్యాధులు వచ్చిన అనంతరం నివారణ చర్యలు తీసుకునేకంటే వాటిని రాకుండా అడ్డుకోవాలని సూచించారు. అంగన్‌వాడీలో చిన్నారులకు అందించే భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్, ఈఓపీఆర్‌డీ నసీర్ అహ్మద్, ఏపీఓ జ్యోతి, పంచాయతీ అధికారులు రాజేశ్ తదితరులు ఉన్నారు.

టీసీఏ లీగ్‌లో మహబూబ్‌నగర్ జట్టు హవా

అచ్చంపేటపై రెండు వికెట్ల తేడాతో గెలుపు


ప్రణవ్ (80 పరుగులు)


అభిలాష్ (5వికెట్లు)

మహబూబ్‌నగర్ క్రీడలు: ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో అచ్చంపేటలో శుక్రవారం జరిగిన సౌత్‌జోన్ అండర్-16 లీగ్ మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ జట్టు విజయం సాధించింది. లీగ్‌లో మహబూబ్‌నగర్ జట్టు శుభారంభం చేసింది. రెండు వికెట్ల తేడాతో అచ్చంపేట జట్టుపై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన అచ్చంపేట జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసింది. జట్టులో అఖిల్ 63 పరుగులు చేయగా.. మహబూబ్‌నగర్ బౌలర్ అభిలాష్ 5 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన మహబూబ్‌నగర్ జట్టు 46.2 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది. ప్రణవ్ 80 పరుగులు చేయగా.. శంకర్ 39 నాటౌట్‌గా నిలిచాడు. అచ్చంపేట బౌలర్ ఫాజిల్ 3వికెట్లు తీశాడు. గెలుపొందిన మహబూబ్‌నగర్ జట్టును టీసీఏ సౌత్ జోన్ ఇన్‌చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీకే ప్రేమ్‌కుమార్ అభినందించారు. సౌత్‌జోన్ లీగ్‌లో ప్రతిభచాటాలని ఆకాంక్షించారు.

డిగ్రీలో చేరేందుకు నేడు చివరి అవకాశం

జడ్చర్ల టౌన్: 2025-26 ఏడాదికి సంబంధించి దోస్త్ ద్వారా డిగ్రీలో చేరేందుకు శనివారం చివరి అవకాశంగా బీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే వెబ్ ఆప్షన్లు పెట్టుకోవడానికి 3వతేదీ ఆదివారం వరకు అవకాశం ఉందని తెలిపారు. ప్రత్యేక విడతలో చేరిన విద్యార్థులందరూ ఈనెల 6నుంచి 8వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్ట్‌ను అందించాలని పేర్కొన్నారు.

కొల్లూర్‌లో శిక్షణ కేంద్రం ప్రారంభం

నవాబుపేట: మండల పరిధిలోని కొల్లూర్‌లో శుక్రవారం ఏకల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఒక్కో విడతలో 30 మంది చొప్పున మహిళలకు ఉచిత శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చంద్రమోహన్, రాములు, నర్సింహాచారి, రాములుగౌడ్, శ్రీశైలం, విమల తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం



జడ్చర్ల టౌన్: పట్టణంలోని బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బజాజ్ ఫైనాన్స్, తపస్ ఫౌండేషన్ సహకారంతో వనమహోత్సవం నిర్వహించారు. బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య ఆధ్వర్యంలో 100గుంతలు తవ్వి మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమవంతు కృషిగా కొన్ని మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. తపస్ ఫౌండేషన్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ స్నేహదీప్ బిస్వాస్ మాట్లాడుతూ.. దేశం మొత్తంలో 2లక్షల మొక్కలు నాటాలనే ఉద్దేశ్యంతో అరణ్య పేరుతో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే డిగ్రీ కళాశాలలో పచ్చదనానికి ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిసి ఇక్కడ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నర్మద, అధ్యాపకులు శ్రీనివాస్, రాఘవేంద్రరెడ్డి, లత, నర్సింహులు, నర్సింహారావు, సూరయ్య, జబీన్, వేణు, నాగరాజు, శివ, బజాజ్ ఫైనాన్స్ సిబ్బంది అజహర్, శివకుమార్, మనోజ్‌గౌడ్ పాల్గొన్నారు.

అడ్డాకులలో వైద్య శిబిరం



అడ్డాకుల: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించి టీబీ పరీక్షలు చేశారు. సుమారు 112మంది శిబిరానికి రాగా 15 మందికి ఎక్స్‌రేలు తీశారు. మరికొందరికి గళ్ల పరీక్ష నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ముదస్సిర్ ఉస్సేన్, డాక్టర్ వీరస్వామి, సీహెచ్‌ఓ షబ్బీర్ ఉస్సేన్, సూపర్‌వైజర్లు రాంనాథ్, జయశ్రీ, సిబ్బంది రాజు, బాలరాజు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ శుక్రవార పూజలు



స్టేషన్ మహబూబ్‌నగర్: శ్రావణమాసపు శుక్రవారం పురస్కరించుకుని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బ్రాహ్మణవాడిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. గణేశ్‌నగర్‌లో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు గోపాల్‌యాదవ్ ఇంట్లో వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. పూజల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధర్నా కరపత్రాల విడుదల



జడ్చర్ల టౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 5న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ మండలాధ్యక్షుడు కృష్ణ కోరారు. శుక్రవారం బాదేపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రకళ, యూటీఎఫ్ నాయకులు మన్యం, శ్రీనివాస్, నరేశ్, శంకర్‌బాబు, శివకుమార్, నజీర్, శ్రీనివాస్, ఆర్య, గోవర్ధన్ పాల్గొన్నారు.



సరదా బండి.. సాగుకు కదిలిందండి!

సరదాగా పిల్లలు ఆడుకునేలా తయారు చేసిన బండి సాగుకు అవసరమైంది.. కూలీల కొరతకు ఐడియాను కనుకున్న రాజు అనే రైతు తన ఇంట్లో చిన్నారులు ఆడుకునే విధంగా తయారు చేసిన చిన్న ఎద్దుల బండిని వరినారు తరలించేలా వాడుకున్నాడు. కూలీలు లభించకపోవడంతో ఇంటిల్లిపాది వరినాట్లలో బీజీ అయిపోయారు. దీంతో తన బైక్‌కు చిన్నబండిని కట్టి దానిలో వరినారును మడులకు తరలించేలా ఏర్పాటు చేసుకున్నాడు. సరదా బండి సాగుకు కదిలిందండి అన్నట్లు ఉంది. దీంతో రాజు ఐడియా అదిరింది గురు అంటూ చూసిన వారంతా సంబుర పడ్డారు. -నవాబుపేట